నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

ఆదివారం 29 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 29, 2023 | RANGAREDDY | పేజీలు PAGES : 12



మహేశ్వరంలో మంత్రి సబితారెడ్డి సమక్షంలో చేరికలు..

సెంటర్ స్ప్రెడ్‌లో..



నవాబుపేట మండలంలో ఓటర్లతో డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

# ప్రచార జోష్

## ఊరూరా హోరెత్తుతున్న బీఆర్ఎస్ ప్రచారం

**అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకెళ్తున్న అభ్యర్థులు**

**మరోసారి ఆశీర్వదిస్తే అండగా ఉంటామని ప్రజలకు భరోసా**

**అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటికెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న నేతలు**

ఎన్నికల ప్రచారంలో గులాబీ దండు కదం తొక్కుతున్నది. అభ్యర్థుల తరఫున బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. తొమ్మిదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకూ వెళ్లి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మరోసారి గెలిపించాలని కోరుతున్నారు. విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. శనివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్ ఫరూక్‌నగర్ మండలంలోని కొండన్నగూడ, వెంకన్నగూడ, బుచ్చుగూడ గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అనాజీపూర్‌లో నిర్వహించిన ధూంధాం కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. నవాబుపేట మండలంలోని కొజ్జవనంపల్లి, కడ్చర్ల, మీనాపల్లి కలాన్, అర్కతల, యావపూర్ గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ముమ్మరంగా ప్రచారం చేశారు.

–రంగారెడ్డి, అక్టోబర్ 28(నమస్తే తెలంగాణ)

లోపలి పేజీల్లో..



షాద్‌నగర్ రూరల్ : కొండన్నగూడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



షాద్‌నగర్ మండలంలో ప్రచార ర్యాలీలో పాల్గొన్న జనం

# ప్రజాసేవే నా లక్ష్యం

**30 రోజులు నాకోసం కష్టపడండి**

**నియోజకవర్గ అభివృద్ధికి మరింత శ్రమిస్తా**

**అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి**

**మరోసారి ఆశీర్వదించండి.. అండగా ఉంటా**

**విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి**

**మహేశ్వరంలో ఎన్నికల పార్టీ కార్యాలయం ప్రారంభం, కార్యకర్తలతో సమావేశం**

# అవాస్తవాలు.. వక్రీకరణలు..

**ఆద్యంతం అర్థంలేని ఆరోపణలతో సాగిన కాంగ్రెస్ బస్సు యాత్ర**

**కర్ణాటకలో 5 గంటలే కరెంట్ సరఫరా చేస్తున్నామంటూ ఒప్పుకుంటూనే.. తెలంగాణపై అక్కసు వెళ్లగక్కిన డిప్యూటీ సీఎం డీకే శివకుమార్**

7

**డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుం దంటూ డీకే శివకుమార్ మాట్లాడగా..**

**రేవంత్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని వక్రీకరిస్తూ అనువాదం..**

**సొంత పార్టీ నేతల నుంచి వెల్లువెత్తుతున్న విమర్శలు**

తాండూరు, పరిగి, చేవెళ్లలో చేపట్టిన కాంగ్రెస్ బస్సు యాత్ర ఆద్యంతం అవాస్తవాలు, వక్రీకరణలతో సాగింది. ఈ కార్యక్రమంలో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మాట్లాడుతూ తాము హామీ ఇచ్చిన మేరకు విద్యుత్ సరఫరా చేయడంలేదంటూ ఒప్పుకుంటూనే.. తెలంగాణ పథకాలపై అక్కసు వెళ్లగక్కాడు. తమ రాష్ట్రంలో 5 గంటలు మాత్రమే కరెంట్ సరఫరా చేస్తున్నామని స్వయంగా ప్రకటించారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందంటూ డీకే మాట్లాడితే అనువాదం చేసే వ్యక్తితో సీఎంగా రేవంత్ ప్రమాణం చేస్తారంటూ చెప్పించుకోవడాన్ని సొంత పార్టీ నేతలే విమర్శిస్తున్నారన్నారు.

–షాబాద్, అక్టోబర్ 28



బస్సు యాత్రలో మాట్లాడుతున్న కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్